
తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక


మోటపలుకుల వెంకట్-తెలంగాణ జీవగడ్డ ఎడిటర్

ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , సోమవారం 26-01-2026 సంపుటి :02 సంచిక : 106 పేజీలు :02 వెల : 3.00




# జాగృతి పార్టీలో చేరండి

## మహేశ్ గౌడ్‌కు కవిత ఆఫర్

కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ
సృజన్‌రెడ్డికి కాంట్రాక్ట్‌లు
ఇప్పించిందే హరీశ్‌రావు
హరీశ్‌రావు బాధ
కమీషన్ల కోసమే

2 లో



## పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం


11 మంది తెలుగు వారికి పద్మశ్రీ

కేంద్ర ప్రభుత్వం ఆదివారం నాడు పద్మ అవార్డులను ప్రకటించింది. ఈసారి ఐదుగురికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు బహుకరించనుంది.న్యూఢిల్లీ, జనవరి 25: కేంద్ర ప్రభుత్వం ఆదివారం నాడు పద్మ అవార్డులను ప్రకటించింది. ఈసారి 5 మందికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు బహుకరించనుంది. పద్మశ్రీ వచ్చిన వారిలో 11 మంది తెలుగు వారు ఉన్నారు.పద్మశ్రీ వచ్చిన తెలుగు వారు వీరే చంద్రమౌళి గద్దమనుగు (తెలంగాణ)దీపికా రెడ్డి ( తెలంగాణ)గద్దెబాబు రాజేంద్ర ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్) గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్)గూడూరు వెంకట్ రావు (తెలంగాణ)కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ (తెలంగాణ)కుమారస్వామి తంగరాజ్ (తెలంగాణ)మాగంటి మురళీమోహన్ (ఆంధ్రప్రదేశ్) పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి (తెలంగాణ) రామారెడ్డి మామిడి (తెలంగాణ)వెంపటి కుటుంబ శాస్త్రి (ఆంధ్రప్రదేశ్)

# సింగరేణి స్కాంలో రేవంత్‌రెడ్డినే లబ్ధిదారుడు: హరీశ్‌రావు

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి,
సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
సంచలన వ్యాఖ్యలు
సింగరేణి స్కాంలో రేవంత్‌రెడ్డినే
లబ్ధిదారుడని షాకింగ్ కామెంట్స్
స్కాంలు, కాంగ్రెస్ అరాచకాలతో
సింగరేణి సంస్థపై భారం



**హైదరాబాద్, జనవరి 25 :** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు  సంచలన వ్యాఖ్యలు చేశారు. సింగరేణి స్కాంలో రేవంత్?రెడ్డినే లబ్ధిదారుడని షాకింగ్ కామెంట్స్ చేశారు. స్కాంలు, కాంగ్రెస్ అరాచకాలతో సింగరేణి సంస్థపై భారం పెరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో స్కీంలు లేవు.. కానీ స్కాంలు పెరిగిపోయాయని ఆరోపణలు చేశారు. జాబ్ క్యాలెండర్‌కాదని.. రేవంత్‌రెడ్డి స్కాంల క్యాలెండర్‌ను తెచ్చారని ఆక్షేపించారు. ఆంధ్రా నేతలతో రేవంత్‌రెడ్డి చేతులు కలిపి.. నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తెలంగాణ భవన్?లో హరీశ్?రావు మీడియాతో మాట్లాడారు.ఆ స్కాంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి.కాంగ్రెస్‌లో అత్యుత్తమ హోదా పొందటానికి అందరికంటే ఎక్కువ అర్హత ఉన్న నాయకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కనేనని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. అంతటి అనుభవం ఉన్న భట్టి విక్రమార్క.. రేవంత్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం పనిచేయటం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణి స్కాంపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

2 లో

# తీవ్ర విషాదం

## నీటి సంపులో పడి ముగ్గురు విద్యార్థినిలు మృతి




నాగర్ కర్నూల్ జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఊరుకొండ మండలం ముచ్చర్లకు చెందిన స్నేహ, సిరి, శ్రీమన్‌లు అనే ముగ్గురు విద్యార్థినిలు నీటి సంపు దగ్గరకు వెళ్లారు. ప్రమాదవశాత్తూ.నాగర్ కర్నూల్, జనవరి 25: జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నీటి సంపులో పడి ముగ్గురు విద్యార్థినిలు ప్రాణాలు కోల్పోయారు. ఊరుకొండ మండలం ముచ్చర్లకు చెందిన స్నేహ, సిరి, శ్రీమన్?లు నీటి సంపు దగ్గరకు వెళ్లి ప్రమాదవశాత్తూ అందులో పడిపోయారు. ఊపిరి ఆడక ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను నీటిలోంచి వెలికి తీసిన తర్వాత పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్నారుల కుటుంబసభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. వారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చిన్నారుల తల్లిదండ్రుల పరిస్థితి చూసి.. గ్రామస్తులు సైతం కంటతడి పెట్టుకుంటున్నారు.

# మున్సిపల్ ఎన్నికలు

## పరిశీలకులకు ట్రైనింగ్



తెలంగాణ : మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు రాఈఉ కసరత్తు చేస్తోంది. ఎన్నికలను పాదర్శకంగా నిర్వహించడానికి నిబద్ధతతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సాధారణ పరిశీలకులు,వ్యయ పరిశీలకులు నిర్వర్తించాల్సిన విధుల గురించి శనివారం రాఈఉ ఆఫీసులో వారికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు.

# జాగృతి పార్టీలో చేరండి-మహేశ్ గౌడ్‌కు కవిత ఆఫర్

హైదరాబాద్, జనవరి 25 : టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత  కీలక సూచన చేశారు. మహేశ్ కుమార్ గౌడ్?ను జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జాగృతిలో చేరితే ఆయనకు మంచి పోస్ట్ ఇస్తానంటూ ఆఫర్ చేశారు. ఆదివారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత మాట్లాడారు.తనను కాంగ్రెస్‌లో చేర్చుకోమని టీపీసీసీ అధ్యక్షుడు అంటున్నారని కవిత అన్నారు. అసలు తానేందుకు కాంగ్రెస్‌లో చేరతాను.. అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. తాను కాంగ్రెస్?లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్?కు కల వచ్చిందా..? అని ఎద్దేవా చేశారు. ఆయన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు.మాజీ మంత్రి హరీశ్‌రావు టార్గెట్‌గా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. 'సృజన్ రెడ్డికి కాంట్రాక్టులు ఇప్పించింది హరీశ్‌రావే. సృజన్‌రెడ్డి పెద్ద తిమింగలంగా మారటానికి ఆయనే కారణం. సృజన్?రెడ్డి.. రేవంత్?రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా... ఆయన తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్?రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమే. కేంద్రమంత్రి కిషన్?రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్?రావు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుంది..?. సీనియర్ అయిన హరీశ్?రావుకు ఈవిషయం తెలియదా. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని? ఆయన అంటున్నారు. అంటే కేసీఆర్ పాలనపైనా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా..' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.'హరీశ్‌రావు లేఖ రాయగానే కిషన్?రెడ్డి మీటింగ్ పెడుతున్నారు. హరీశ్?రావు బాధ అంతా ఆయన కమీషన్ల కోసమే. ఆయనకు చెందిన కంపెనీకి సింగరేణి టెండర్ ఎలా వచ్చింది. ఆంధ్రప్రదేశ్?లో ఉన్న బొగ్గు గనులను తెలంగాణకు కేటాయించటానికి కిషన్?రెడ్డి చొరవ తీసుకోవాలి. బీఆర్ఎస్ కాంట్రాక్టర్ల పక్షాన మాట్లాడటం బాధాకరం. జీతాలు ఇవ్వటానికి కూడా సింగరేణి వద్ద నిధులు లేవు. జాగృతి రెండేళ్లుగా సింగరేణి టెండర్?లపై మాట్లాడుతుంటే భట్టి విక్రమార్క కనీసం? స్పందించలేదు. సింగరేణికి చెందిన 25టెండర్లలో ఎక్కువ బీఆర్ఎస్ నేతలకు చెందిన కంపెనీలకే దక్కాయి. ఓబీ వర్క్స్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకురావడం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు. సింగరేణి కార్మికుల కోసం జాగృతి పోరాటం చేస్తుంది' అని కవిత స్పష్టం చేశారు.



# సింగరేణి స్కాంలో రేవంత్‌రెడ్డినే లబ్ధిదారుడు: హరీశ్‌రావు



హైదరాబాద్, జనవరి 25 : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు  సంచలన వ్యాఖ్యలు చేశారు. సింగరేణి స్కాంలో రేవంత్?రెడ్డినే లబ్ధిదారుడని షాకింగ్ కామెంట్స్ చేశారు. స్కాంలు, కాంగ్రెస్ అరాచకాలతో సింగరేణి సంస్థపై భారం పెరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో స్కీంలు లేవు.. కానీ స్కాంలు పెరిగిపోయాయని ఆరోపణలు చేశారు. జాబ్ క్యాలెండర్‌కాదని.. రేవంత్‌రెడ్డి స్కాంల క్యాలెండర్‌ను తెచ్చారని ఆక్షేపించారు. ఆంధ్రా నేతలతో రేవంత్‌రెడ్డి చేతులు కలిపి.. నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తెలంగాణ భవన్?లో హరీశ్?రావు మీడియాతో మాట్లాడారు.ఆ స్కాంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి. కాంగ్రెస్‌లో అత్యుత్తమ హోదా పొందటానికి అందరికంటే ఎక్కువ అర్హత ఉన్న నాయకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కనేనని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. అంతటి అనుభవం ఉన్న భట్టి విక్రమార్క.. రేవంత్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం పనిచేయటం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణి స్కాంపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భట్టి లబ్ధిదారుడా లేదా అనేది విచారణలో తేలుతుందని తెలిపారు. అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు గతంలో మంత్రులు రాజీనామా చేసేవారని ప్రస్తావించారు. సింగరేణి ఓబీ వర్క్స్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తెచ్చిందే కాంగ్రెస్? అని గుర్తుచేశారు. తనకు లేఖ రాస్తే.. ముఖ్యమంత్రితో మాట్లాడుతానని భట్టి అనటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రేపో, మాపో తమకు మరో ప్రేమ లేఖ(సిట్ నోటీసు) వస్తుందని సెటైర్లు గుప్పించారు.

**టెండర్లను రద్దు చేయాలి**

మే 2025లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీ వర్క్స్ కోసం సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకొచ్చిందని హరీశ్?రావు ప్రస్తావించారు. ఓబీ వర్క్స్‌లో మొదటి లబ్ధిదారుడు ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డినేనని ఆరోపణలు చేశారు. నైనీ బ్లాక్ టెండర్లు కాదని.. సైట్ విజిట్ సర్టిఫికెట్ మీద జరిగిన అన్ని టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2025 మే నుంచి ఎంతమందికి సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిని బొగ్గు స్కాం నుంచి బయట పడేయటానికి ప్రయత్నం చేసి భట్టివిక్రమార్క విఫలమయ్యారని విమర్శించారు. భట్టి మాటల గారడితో మసిపూడి మారేడుకాయ చేసే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. సింగరేణి స్కాంలో లబ్ధిదారులు ఎవరు.. నష్టం ఎంత. ఎవరు బాధ్యులో.. భట్టివిక్రమార్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**భట్టి రక్షిస్తున్నారు..**

సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది బాగోతం బయటపడకుండా.. భట్టి రక్షిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ నేతల స్వార్థం కోసం వారికి అనుకూలంగా సింగరేణి విధనాలను మార్చారని ఆక్షేపించారు. 2018లోనే సైట్ విజిట్ సర్టిఫికెట్ ఉందని భట్టి తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. భారతదేశంలో ఓబీ వర్క్స్ సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానమే లేదని స్పష్టం చేశారు. 2018 నుంచి 2024 వరకు అనేక ఓబీ వర్క్స్?కు టెండర్లు జరిగాయని... వాటికి సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం లేదని ప్రస్తావించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ కోసం కాంట్రాక్టర్లతో ఏర్పాటు చేసిన మీటింగ్ మినిట్స్ ఆఫ్ ద బుక్?ను బయట పెట్టాలని కోరారు. మైనింగ్‌లో అనుభవం ఉన్న కాంట్రాక్టర్‌లను పక్కన పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ అధికారికంలోకి వచ్చాక సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిందని హరీశ్‌రావు ఆరోపించారు.





# ఐసీసీ చురకలు

## టీ20 ప్రపంచ కప్‌నకు జట్టును ప్రకటించిన పాకిస్తాన్

టీ20 ప్రపంచ కప్ 2026 కోసం పాకిస్తాన్ తమ జట్టును ప్రకటించింది. బంగ్లాదేశ్?ను ఐసీసీ ఈ టోర్నీ నుంచి తప్పించడంతో పాక్ కూడా వైదొలుగుతుందన్న వార్తలు వచ్చాయి. ఐసీసీ ఈ విషయంపై తీవ్రంగా స్పందించడంతో పీసీబీ వెనక్కి తగ్గి జట్టును ప్రకటించింది.

బంగ్లాను టీ20 ప్రపంచ కప్ నుంచి

కూడిన జట్టును ప్రకటించింది. సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పీసీబీ(ూజదీ) జట్టును ప్రకటించింది. బాబర్ ఆజం, షాహిన్ అఫ్రిదీలు తిరిగి జట్టులో చోటు దక్కించుకోగా.. హారిస్ రౌఫ్?పై వేటు పడింది.




ఐసీసీ చురకలు.. టీ20 ప్రపంచ కప్?నకు జట్టును ప్రకటించిన పాకిస్తాన్

ఇంటర్నెట్ డెస్క్: ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచ కప్ 2026 సమరం ప్రారంభం కానుంది. దీనికి భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. ఈ మెగా టోర్నీ(ఒ20 ఔశీతీశ్రీస జబజూ) కోసం పాకిస్తాన్ తమ జట్టును ప్రకటించింది. అయితే బంగ్లాదేశ్?ను ప్రపంచ కప్ నుంచి తప్పించిన నేపథ్యంలో.. పాక్ కూడా అదే బాటలో నడుస్తుందని వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్?కు మద్దతు ఇచ్చిన పాక్?పై ఐసీసీ(×జజ) తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేయడంతో పీసీబీ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ టోర్నీ కోసం 15 మందితో

తప్పించిన నేపథ్యంలో ఆ దేశానికి బాసటగా పాక్ కూడా టోర్నీ నుంచి వైదొలుగుతుందా అన్న చర్చ మొదలైంది. దీనిపై పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ స్పందించాడు. 'ప్రభుత్వ నిర్ణయం ప్రకారమే పీసీబీ నడుచుకుంటుంది. మా ప్రభుత్వం వద్దంటే వాళ్లు ఇంకో జట్టును ఆహ్వానించవచ్చు' అని నఖ్వీ అన్నాడు. అయితే ఈ వ్యాఖ్యలను ఐసీసీ సీరియస్?గా తీసుకుంది. ఒకవేళ పాకిస్తాన్? కూడా టీ20 ప్రపంచకప్? నుంచి వైదొలిగితే ఆ దేశ క్రికెట్?పై తీవ్ర ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్? మెగా టోర్నీ కోసం తమ జట్టును ప్రకటించింది.

# రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్‌లకు 'పద్మశ్రీ'



గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. క్రీడా విభాగంలో పలువురికి పద్మ అవార్డులు వరించాయి. హాకీ, క్రికెట్, ఫుట్‌బాల్, పారా - ఆర్చరీ విభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన దిగ్గజ క్రీడాకారులను ఈ గౌరవం వరించింది.

ఇంటర్నెట్ డెస్క్: గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రప్రభుత్వం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించినవారిని ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. క్రీడా విభాగంలో పలువురికి పద్మ అవార్డులు వరించాయి. హాకీ, క్రికెట్, ఫుట్?బాల్, పారా -ఆర్చరీ విభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన దిగ్గజ క్రీడాకారులను ఈ గౌరవం వరించింది. భారత అత్యున్నత పౌర పురస్కారాల జాబితాలో ఈ సారి క్రీడాకారులకు పెద్దపీట వేశారు.

భారత మాజీ హాకీ గోల్?కీపర్?, కెప్టెన్? పీఆర్? శ్రీజేశ్?ను పద్మ అవార్డుల్లో రెండో అత్యున్నత పురస్కారమైన పద్మభూషణ్? వరించింది. శ్రీజేశ్




పారిస్ ఒలింపిక్స్?లో ఎన్నో అద్భుత సేవ్?లతో భారత జట్టు వరుసగా రెండోసారి కాంస్య పతకం సాధించడంలో కీలకపాత్ర పోషించాడు.



తర్వాత అంతర్జాతీయ కెరీర్?కు వీడ్కోలు పలికాడు. దశాబ్దానికిపైగా భారత క్రికెట్?కు సేవలందించిన రవిచంద్రన్ అశ్విన్ ఇటీవల అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. ఆయన చేసిన సేవలకుగాను పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక చేశారు. టెస్టు, టీ20లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేల్లో కొనసాగిస్తూ అద్భుతమైన ప్రదర్శనలు చేస్తోన్న స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మకు పద్మ శ్రీ వరించింది. భారత ఆల్?టైమ్? ఫుట్?బాల్ ప్లేయర్లలో ఒకరైన మణి విజయన్ కూడా పద్మశ్రీ వరించింది. 2024 పారాలింపిక్స్?లో స్వర్ణం సాధించిన హర్విందర్? సింగ్ కూడా పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యాడు. పారాలింపిక్స్?లో పసిడి నెగ్గిన తొలి భారత ఆర్చర్? హర్విందర్? కావడం విశేషం.

క్రీడా విభాగంలో పద్మ అవార్డులు దక్కింది వీరికే

పీఆర్ శ్రీజేష్-కేరళ (హాకీ) పద్మభూషణ్
హర్విందర్ సింగ్-హరియాణా (పారా ఆర్చర్) పద్మశ్రీ
రోహిత్ శర్మ-మహారాష్ట్ర(క్రికెట్)-పద్మశ్రీ
హర్మన్ ప్రీత్ కౌర్- పంజాబ్(క్రికెట్)- పద్మశ్రీ
రవిచంద్రన్ అశ్విన్-తమిళనాడు (క్రికెట్) పద్మశ్రీ
మణి విజయన్-కేరళ (ఫుట్?బాల్) పద్మశ్రీ
సత్యపాల్ సింగ్- ఉత్తరప్రదేశ్ (పారా అథ్లెట్ కోచ్?) పద్మశ్రీ

# మమ్ముట్టికి పద్మ భూషణ్, రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లకు పద్మశ్రీ




గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక అవార్డులను ప్రకటించింది.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక అవార్డులను ప్రకటించింది. మొత్తంగా 113 మందికి పద్మశ్రీ, 13 మందికి పద్మభూషణ్. 5 గురికి పద్మ విభూషణ్ అవార్డుల?ను కేంద్రం ఆదివారం ప్రకటించింది. వీరిలో సినీ నటులు కేర?ళ నుంచి మమ్ముట్టి, గాయని అల్కా యాజ్ఞిక్‌లకు పద్మ భూషణ్ , తెలుగు నుంచి రాజేంద్ర ప్రసాద్ మురళీ మోహన్ లకు, తమిళ నటుడు మాదవన్, బెంగాలీ నటుడు ప్రోసేన్‌జిత్ ఛటర్జీలకు పద్మశ్రీ, బాలీవుడ్ నుంచి దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్ అవార్డులను ప్రకటించింది.

# 47 ఏళ్ళ వయసు

## 30 ఏళ్లుగా సినిమాల్లోనే

కవ్వించే నయనం... గమ్మత్తయిన గాత్రం... మైమరిపించే దరహాసం... రాణి ముఖర్జీ ట్రేడ్?మార్క్?. అత్యధిక పారితోషికం తీసుకున్న తారగా... టాప్?లో ట్రెండైన బ్యూటీగా... అభిమానుల హృదయ స్పందనగా... ఒకప్పుడు బాలీవుడ్?ను ఏలిన కలల 'రాణి కవ్వించే నయనం... గమ్మత్తయిన గాత్రం... మైమరిపించే దరహాసం... రాణి ముఖర్జీ ట్రేడ్?మార్క్?. అత్యధిక పారితోషికం తీసుకున్న తారగా... టాప్?లో ట్రెండైన బ్యూటీగా... అభిమానుల హృదయ స్పందనగా... ఒకప్పుడు బాలీవుడ్?ను ఏలిన కలల 'రాణి'... పరిశ్రమలోకి అడుగుపెట్టి మూడు దశాబ్దాలు . ఆమె సుదీర్ఘ ప్రయాణంలో... మరిచిపోలేని మజిలీలు, మాటలకందని భావాలు, భావోద్వేగాలు ఎన్నో. ఈ ఏడాది రాణి ముఖర్జీకి చాలా ప్రత్యేకం. ఆమె పరిశ్రమలోకి వచ్చి ముప్పై ఏళ్లు. 'రాజా కీ ఆయేగీ బారాత్?'తో 1996లో బాలీవుడ్?లోకి అడుగుపెట్టిన రాణి... ఆ తరువాత అద్భుతమైన చిత్రాలతో... ఎన్నో గుర్తుండిపోయే పాత్రలతో పరిశ్రమలో ధృవతారగా ఎదిగారు. విశేషం ఏమిటంటే... 47 ఏళ్ల ఆమె జీవితంలో మూడు దశాబ్దాలు సినీ ప్రయాణంలోనే గడిచిపోయాయి. ముంబయిలో పుట్టిన రాణి తల్లి కృష్ణ ముఖర్జీ గాయని. తండ్రి రామ్? ముఖర్జీ దర్శకుడు, 'ఫిల్మాలయా స్టూడియో' సహవ్యవస్థాపకుడు. అన్నయ్య రాజా ముఖర్జీ దర్శకనిర్మాత. ఒకప్పటి స్టార్? హీరోయిన్? కాజోల్?, నటి దేబశ్రీ






# అల్లు అర్జున్-సందీప్ రెడ్డి వంగా కాంబో థియేటర్లు




పాన్ వరల్డ్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.గతేడాది పుష్ప సినిమాతో దేశాన్ని షేక్ చేసిన అల్లు అర్జున్ ఇప్పుడు అట్లీ దర్శకత్వంలో భారీ పాన్ వ?ర?ల్డ్? సినిమాలో న?టిస్తున్న విష?యం తెలిసిందే. అర్జున్ 22వ చిత్రంగా తెర?కెక్కుతున్న ఈ సినిమా ప్ర?స్తుతం షూటింగ్?లోనే ఉండ?గానే ఇటీవ?ల మ?రో త?మిళ డైరెక్ట?ర్ లోకేశ్ క?న?గ?రాజ్ (రాశీనివంప్త్ర ఖుఝుప్రుఘతీఝుయి) తో త?న 23వ మూవీకి సైతం గ్రీన్ సిగ్న?ల్ ఇచ్చి ర?చ్చ లేపాడు. దీంతో రెండు రోజులుగా అల్లు అర్జున్ పేరు సోష?ల్ మీడియాలో మారు మ్రోగుతుంది. ఇదిలాఉండ?గానే అట్లీ సినిమా అనంత?రం సందీప్ రెడ్డి వంగా తో సినిమా ఫిక్స్ అయింద?నే మ?రో ఇంట్రెస్టింగ్ న్యూస్ బ?య?ట?కు రావ?డంతో అభిమానుల? ఆనందానికి అవ?ధుల్లేకుండా పోయింది. ఫ్యాన్స్కురెక్కి పోతున్నారు విషయానికి వస్తే.. అర్జున్ రెడ్డి సినిమాతో తెలుగు నాట ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నాడు సందీప్ రెడ్డి వంగా. ఆపై కబీర్ సింగ్ చిత్రంలో నేషనల్ లెవల్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఆయన యానిమ?ల్ చిత్రంతో ప్ర?పంచ వ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యాడు. ఇప్పుడు ప్రభాస్‌తో స్పిరిట్ అనే పాన్ ఇండియాను తెరకెక్కిస్తూ బిజీగా ఉన్నాడు. అయితే తొలుత అర్జున్ రెడ్డి చిత్రాన్ని అర్జున్‌తోనే తీయాల?ని దక్కించుకున్నాడు.

ఈ సినిమా అనంత?రం ప?లు సంద?ర్భాల్లో అర్జున్‌తో ఓ సినిమా మాత్రం ఖచ్చితంగా ఉంటుంద?ని సందీప్, టీ సిరీస్ నిర్మాత?లు చెబుతూ వచ్చారు. దాంతో వీరిద్ద?రి కాంబోలో సినిమా ఉంటుంద?ని చాలాకాలంగా ప్ర?చారం జ?రిగింది గానీ ఆ తర్వాత మరో కొత్త అప్డేట్ లేక ఇక సినిమా ఉండ?ద?ని అంతా అనుకున్నారు. అంతేగాక యానిమల్‌తో సందీప్ బాలీవుడ్‌లో బిజీ కావడం, దానికి సీక్వెల్స్ ఉంటాయని చెప్పడం ఈ లోపు ప్రభాస్‌తో సినిమా లైన్‌లోకి వచ్చి అర్జున్‌తో సినిమా మరుగున పడిపోయింది.ఈ నేపథ్యంలోనే తాజాగా సందీప్ దర్శకత్వంలో ప్రభాస్‌తో స్పిరిట్ సినిమాను నిర్మిస్తోన్న? టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ ఆసక్తికర విషయాలు వెల్ల?డించాడు. ఆయ?న ఓ మీడియాతో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభాస్‌తో స్పిరిట్, ఆపై యానిమ?ల్ పార్క్ అనంత?రం అల్లు అర్జున్‌తో సినిమా ఉంటుందని ప్రకటించారు. అయితే ఈ సినిమా అల్లు అర్జున్ 25వ సినిమా కానుండ?డం విశేషం. అట్లీ, లోకేశ్ కనగరాజ్ సినిమాల అనంతరం సుకుమార్‌తో పుష్ప?3 పూర్త?య్యాక 2028లో ఈ చిత్రం పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. అప్ప?టిలోగా సందీప్ స్పిరిట్?, యానిమ?ల్ పార్క్ చిత్రాలు పూర్త?య్యాక తెర?కెక్కించే సినిమా అల్లు అర్జున్?దే కానుంది.